క్లుప్తంగా

కరాటేలో పతకాలు



మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్ కేశవ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుంచి పదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో మూడో అంతర్జాతీయ మార్షల్ చాంపియన్ షిప్ కరాటే పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన క్రీడాకారులు పతకాలు సాధించినట్లు కరాటే కోచ్ జాహిద్ మంగళవారం తెలిపారు. కరాటే అండర్–17, 19 కేటగిజురీలో సోహా తబస్సుమ్ బంగారు, అయిషా వెండి పతకం సాధించారు. అండర్–8,10,12 కేటగిరిలో హరి చరణ్ , సామ్యూల్, మనితేజ్, ఉత్తమ్ క్రిష్, ఉదయశ్రీ వెండి పతకం సాధించారన్నారు.

మేనిఫెస్టోలో చేర్చాలి



గూడూరు: రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఆదివాసీల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూపతి అరుణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఆదివాసీల సమస్యలను ఏ ఒక్క పార్టీ కూడా పట్టించుకోలేదన్నారు. ఆదివాసీలు ఏకమై ఓటు కోసం వచ్చే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తాటి సునీల్, పడిగె మంగయ్య, పూనెం ఎర్రయ్య, నాగేష్, సంతోష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు



మహబూబాబాద్ రూరల్: వైఎస్సార్ టీపీ నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోతు రాములునాయక్ మంగళవారం దరఖాస్తు చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రచార కమిటీ చైర్మన్ రమేష్, సత్యవతి, గణేష్ నాయక్, లింగారెడ్డి తదితరులకు దరఖాస్తు అందజేశాడు.

ఓంకార్ ఆశయసాధన కోసం కృషి చేయాలి

గూడూరు: సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఓంకార్ వర్ధంతిని నిర్వహించారు. వీరస్వామి, నర్సయ్య పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ

గూడూరు: మండలంలోని గుండెంగ శివారు కోపితండాలో మంగళవారం మధ్యాహ్నం తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడ చందూనాయక్ వాగ్యతండాలో బంధువు మృతి చెందగా వెళ్లాడు. భార్య మోతీ తాళం వేసి చేను వద్దకు వెళ్లింది. అదే తండాలో బోడ పద్మ ఇంటికి తాళం వేసి కూలీ పనులకు వెళ్లింది. ఈక్రమంలో తాళం వేసి ఉన్న ఈ రెండు ఇళ్లలో మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి చోరీ చేశారు. బోడ చందూనాయక్ రెండున్నర తులాల బంగారు నక్లెస్, 24 తులాల వెండి పట్టా గొలుసులు, 7తులాల వెండి గొలుసు, అరతులం బంగారు కమ్మలు, నగదు రూ.10వేలు, అదే విధంగా బోడ పద్మ ఇంట్లో నగదు రూ.10వేలు ఎత్తుకెళ్లారు. బాధితులు వెంటనే గూడూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

గుడుంబా, మద్యం పట్టివేత

నెల్లికుదురు: అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపాడు. వివరాలు.. తొర్రూరు మండలం హెచ్ తండాకు చెందిన బానోత్ ప్రవీణ్ ఇతర రాష్ట్రాల నుంచి మండల కేంద్రంలో సరఫరా చేయడానికి రూ.50వేల విలువ చేసే 10బస్తాలు 5.5క్వింటాళ్ల నల్లబెల్లం, 5బస్తాలల్లో 2.5 క్వింటాళ్ల పటిక బెల్లంను కారులో తరలిస్తున్నట్లు తెలిపాడు. బెల్లం, పటికతోపాటు కారును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

రూ.20వేల మద్యం పట్టివేత

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని వేల్పుల సత్యనారాయణ కాలనీలోని ఓ బెల్టు షాపులో తనిఖీలు చేయగా రూ.4వేల విలువైన మద్యం పట్టుబడిందని టౌన్ ఎస్సై విజయరాంకుమార్ తెలిపారు. అదేవిధంగా మండలంలోని రూరల్ ఏఎస్సై రమేష్ తనిఖీలు చేయగా రంగశాయిపేటలో రూ.12వేల విలువైన, జమాండ్లపల్లిలో రూ.4వేల విలువైన మద్యం పట్టుబడిందని రూరల్ ఎస్సై రాంచరణ్ పేర్కొన్నారు.

చిన్నగూడూరు: గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల ఆధ్వర్యంలో సంయుక్త దాడులు నిర్వహించారు. మంగళవారం మరిపెడ సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉగ్గంపల్లి శివారు ధూమ్లా తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 3వేల లీటర్ల బెల్లం పానకం, 50లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని పలువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపాడు. ఇకపై తండాల్లో ఎవరైనా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాడు. దాడుల్లో ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు, ఎస్సై సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



చిన్నగూడూరు: బెల్లంపానకం ధ్వంసం చేస్తున్న పోలీసులు

దంతాలపల్లి: మండలంలోని గున్నెపల్లి గ్రామపంచాయతీలో గల పాండ్యతండాలో దాడులు నిర్వహించి 10లీటర్ల గుడుంబా, 500లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, సారా తయారు చేస్తున్న గుగులోత్ రూపుసింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. దాడుల్లో సిబ్బంది జన్నయ్య, బగ్గు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



గంగారం: సీజ్ చేసిన మద్యం బాటిళ్లను చూపుతున్న ఎస్సై దిలీప్

గార్ల: మండలంలోని అంజనాపురం గ్రామంలో గుడుంబా స్థావరంపై పోలీసులు దాడి చేసి 250లీటర్ల బెల్లంపానకం, 20లీటర్ల కాపుసారాను స్వాధీనం చేసుకొని ఆంగోత్ పీరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం తెలిపాడు.

గంగారం: మండలంలోని జంగాలపల్లి, తాల్లగుంపు గ్రామంలో 300లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసి, 16లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా చింతగూడెం గ్రామంలో బెల్టుషాపులపై దాడులు నిర్వహించి మద్యంను స్వాధీం చేసుకోని పలువురు నిందితులపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై దిలీప్ తెలిపాడు. 20మంది నాయకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపాడు.

ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మరు



పెద్దవంగర: మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

● మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర: ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి కబుర్లను నికాసైన పాలకుర్తి ప్రజలు నమ్మబోరని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని బొమ్మకల్లుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గంగారపు పెద్ద వెంకన్న, వెంకన్న, సుమంత్, రాజేష్, వెంకన్న, యాకయ్య, సోమయ్య, ద్రావిడ్ బీఆర్‌ఎస్‌లో చేరారు. తొర్రూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పలు పార్టీల నాయకులు వచ్చి మాయమాటలు చెబుతారని వారి మాటలను నమ్మొద్దని మంత్రి సూచించారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్ యాదవ్, సమ్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్: వాహనదారులు నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్ అన్నారు. జిల్లా కేంద్రంలో పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూసెంటర్‌లో రోడ్డు మధ్యలో నిలిపి ఉంచిన వాహనాలను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపిన 41 మందికి జరిమానాలు విధించి, 10 వాహనాలను సీజ్ చేశారు. ప్రతీ ఒక్కరు వాహనాలను పార్కింగ్ చేసిన సమయంలో హ్యాండిల్ లాక్ వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల మేరకు వాహనాలు నడపాలని పేర్కొన్నారు. తనిఖీల్లో టౌన్ ఎస్సైలు విజయరాంకుమార్, రామారావు, దీపిక, తాహెర్ బాబా, ట్రాఫిక్ ఎస్సై శ్యాంసుందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న టౌన్ సీఐ సతీష్

కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించాలి



పెద్దవంగర: ప్రచారంలో పాల్గొన్న ఝాన్సీరెడ్డి

పెద్దవంగర: ప్రజాసేవ చేసేందుకే వచ్చాను.. సంపాదించుకోవడానికి రాలేదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నవంగర, చిట్యాల, బొమ్మకల్లు గ్రామాల్లో చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఝాన్సీరెడ్డి ప్రచారం చేశారు. నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. అనంతరం ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, రామకృష్ణారెడ్డి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీ పథకాలపై మంగళవారం ప్రచారం నిర్వహించారు. పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.



మహబూబాబాద్ రూరల్: గ్యారంటీ పథకాలపై వివరిస్తున్న రాము, తదితరులు

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై జిల్లా కావనెంట్ ఫెలోషిప్ అధ్యక్షుడు బానోతు సేవియానాయక్, నాయకులు సూరనేని రాము, ఏకుల రవీందర్ ప్రజలకు వివరించారు. జిల్లా కేంద్రంలోని 26వ వార్డు సిగ్నల్ కాలనీలో క్రైస్తవ నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు.

బయ్యారం: రానున్న ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు భూక్య ప్రవంతి అన్నారు. మంగళవారం బయ్యారంలో గడపగడపకు కాంగ్రెస్ నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుంచి పోటీలో నిలవనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహా, శ్రీను, విక్రమ్, రవి పాల్గొన్నారు.

'మెరిట్ ఉన్నా ఉద్యోగం ఇవ్వలేదు'

నెహ్రూసెంటర్: వైద్యారోగ్యశాఖలో చేపట్టిన ఉద్యోగ నియామకాల్లో మెరిట్ ఉన్నప్పటికీ ఉద్యోగం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కోగిల నాగరాజు మంగళవారం ఆవేదన వ్యక్తం చేశాడు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో తనకంటే తక్కువ మార్కులు ఉన్న మరొకరికి మొదటి స్థానంలో చూపిస్తూ తనను రెండోస్థానంలోకి మార్చారని ఆరోపించారు. ఈవిషయమై డీఎంహెచ్‌ఓ, సిబ్బందిని అడుగగా మెరిట్ ప్రకారమే లిస్టు తయారు చేశామని, పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని నాగరాజు తెలిపారు. ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్య తీసుకోవాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మహబూబాబాద్ రూరల్: ఎంఎంటీపీఎఫ్ పాస్టర్స్ నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలోని పాస్టర్ స్టీవెన్ చర్చిలో మంగళవారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడు రెవరెండ్ పత్తిపాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ అధ్యక్షుడిగా రెవరెండ్ బల్లెం మార్క్, వైస్ ప్రెసిడెంట్‌గా మోతిలాల్, జనరల్ సెక్రటరీగా రెవరెండ్ జి.మంగిలాల్, జాయింట్ సెక్రటరీగా ప్రశాంత్ పాల్, ట్రెజరర్‌గా వినోద్ ఎన్నికయ్యారు.

గెలుపు కోసం కృషి చేయాలి

మరిపెడ రూరల్: బీఆర్‌ఎస్ గెలుపు కోసం పార్టీ సోషల్ మీడియా వారియర్స్ కష్టపడి పని చేయాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. మండలంలోని ఎల్లంపేట పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ సోషల్ మీడియా వారియర్స్ సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవిచంద్ర మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ మేనిఫెస్టో పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం అర్హులైన సోషల్ మీడియా వారియర్స్ అందరికీ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అశోక్, వెంకన్న, వంశీ, సురేష్, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్ రవిచంద్ర

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) శివారు బంగారుగూడెం, బంచరాయి తండా సమీపంలోని లిఫ్ట్ ఇరిగేషన్‌లో రెండు విద్యుత్ మోటార్ల రిపేరుకు రూ.50వేల ఆర్థికసాయాన్ని కిసాన్ పరివార్ అధినేత భూపాల్‌నాయక్ మంగళవారం అందజేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎత్తిపోతల పథకంలో రెండు మోటార్లు కాలిపోయి రైతులు ఇబ్బంది పడుతుంటే నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిసాన్ పరివార్ సభ్యులు బీమానాయక్, హరిబాబు, మోహన్ పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన గడ్డం మురళీ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఈమేరకు గ్రామానికి చెందిన కోఆప్షన్ సభ్యుడు, మారుతి ఐరన్ సిమెంట్ షాపు యజమానికి బోనగిరి శ్రీధర్ మంగళవారం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన యువకులు కలసి రూ.10,500 అందజేశారు. కార్యక్రమంలో శివభరత్, సోమేశ్వర్, ఉమాశంకర్, భిక్షపతి, ప్రవాసిత్, హనుమరాజ్, కుమార్, సుజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పరిశుభ్రత పాటించాలి



మహబూబాబాద్: షాపుల యజమానులు రోడ్లపై చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత పాటించని షాపుల యజమానులకు రూ.18వేల జరిమానా విధించారు. మేనేజర్ శ్రీధర్, సిబ్బంది రాజేష్ పాల్గొన్నారు.

పలువురి బైండోవర్

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు 13మందిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ మంగళవారం తెలిపాడు.

సన్మానం

మహబూబాబాద్ అర్బన్: మానుకోట నియోజవర్గ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్, కర్ణాటక బీజేపీ రాయచూరు ఎమ్మెల్యే తిప్పరాజును మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రామచంద్రరావు, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ జిల్లా కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించాడు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు పల్లె సందీప్, వెన్నమల సందీప్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాల్లోని పోలింగ్ భూతులను ఆయా పంచాయతీ కార్యదర్శులతో కలసి ఎంపీడీఓ శేషాద్రి, తహసీల్దార్ రాజు మంగళవారం పరిశీలించారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

కొత్తగూడ: బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని మండల కేంద్రంలో నాయకులు అజ్మీర ప్రహ్లాద్, కృష్ణవేణి నాయక్‌లు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, తాటి కృష్ణ, బలరాం, జవహర్‌లాల్, మునేందర్, సారయ్య, నవీన్‌నాయక్, మధు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలి

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్న జీపీ కార్మికులకు 6నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని వేతనాలు ఇవ్వాలని అధికారులను కోరారు.

వైద్యశిబిరం



కురవి: సీరోలు మండలం చింతపల్లి గ్రామంలో ఇండియన్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) ఆధ్వర్యంలో మంగళవారం కిడ్నీ వ్యాధి నివారణపై ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈమేరకు పలువురికి రక్త పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ అసిస్టెంట్‌లు హుస్సేన్, ప్రీతి, స్వప్న, సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ హిమబిందు, కురవి పీహెచ్‌సీ విరాజిత, ఎఎన్‌ఎంలు జ్యోతి, శైలజ పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు



గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో బతుకమ్మ వేడుకల్లో భాగంగా మంగళవారం నాల్గో రోజు నానబియ్యం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

రైల్వేస్టేషన్ భవనానికి మరమ్మతులు

గార్ల: వారం రోజుల క్రితం గార్ల రైల్వేస్టేషన్‌ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియతో కలసి సందర్శించారు. రైల్వేస్టేషన్ నుంచి స్టేషన్ భవనానికి మరమ్మతులు చేపట్టాలని రైల్వే అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈమేరకు స్పందించిన రైల్వే అధికారులు మంగళవారం నుంచి రైల్వేస్టేషన్ భవనానికి మరమ్మతు పనులు ప్రారంభించారు.

నాగాభరణం బహూకరణ

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలో కొలువై ఉన్న పార్వతి సమేత రామలింగేశ్వర స్వామికి ఇత్తడి కిరీటం, నాగాభరణం దాతలు బండి చంద్రశేఖర్, బండి చిరంజీవి మంగళవారం ఆలయానికి బహూకరించారు.

పాలకుర్తి అసెంబ్లీ స్థానం కేటాయించాలి

తొర్రూరు: రజకులకు పాలకుర్తి అసెంబ్లీ స్థానం కేటాయించాలని ఏబీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగుల యాదగిరి తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ప్రతినిధి, కేరళ ఎంపీ కె.మురళీధర్‌ను యాదగిరి ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. రజక సామాజిక వర్గం నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా కొనసాగుతున్న తనకు పాలకుర్తి స్థానం కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డలో రజక సామాజికవర్గానికి ప్రాధాన్యమివ్వాలని కోరారు. పాలకుర్తిలో బీసీల ఓట్లు అత్యధికమని, వారిని విస్మరించవద్దని యాదగిరి అన్నారు.

మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పాషా



కురవి: సీరోలు మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా కొత్తూరు(సీ) గ్రామానికి చెందిన షేక్ మహబూబ్‌పాషాకు పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి మంగళవారం నియామక పత్రాన్ని అందజేశాడు.

అధ్యక్షుడిగా యాసిన్‌పాషా

దంతాలపల్లి: కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలో కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన యాసిన్ పాషా ఎన్నికయ్యాడు. మంగళవారం జిల్లాకేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశాడు.

అన్నపూర్ణాదేవి అలంకరణలో దుర్గామాత

డోర్నకల్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం దుర్గామాత అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక వేంకటేశ్వరాలయం దుర్గామాత మండపం వద్ద అన్నదానం చేశారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని ఆర్యవైశ్యభవన్‌లో శ్రీవాసవీ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గాదేవి మండపం ఎదుట మంగళవారం మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలను నిర్వహించారు.

గూడూరు: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా బేకరి ఎదుట కొలువుదీరిన అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గార్ల: దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని గార్లలోని ఏవీఆర్ ఫంక్షన్ హాలు ఎదుట ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహం ఎదుట నిర్వాహకులు అన్నదానం చేశారు.

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీవీర బ్రహ్మేంద్ర స్వామివారి దేవాలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీదుర్గాదేవీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బెస్త బజార్ స్నేహ భారత్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



గూడూరు: పూజలో పాల్గొన్న భక్తులు



మానుకోటలో దీపోత్సవ పూజలు చేస్తున్న మహిళలు



కేసముద్రం: సామూహిక కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు



గార్లలో అన్నదానం..

బయ్యారం: బయ్యారం, ఇర్సులాపురం గ్రామాల్లో దుర్గామాత అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.

ప్లాస్టిక్‌లో పచ్చదనం..

కేసముద్రం: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువుల్లో పలు రకాల మొక్కలను పెంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తన వంతుగా కృషి చేస్తున్నాడు కేసముద్రంవిలేజ్‌కి చెందిన ప్రకృతి ప్రేమికుడు మందుల శ్రీనివాస్. వివరాలు ఇలా.. కేసముద్రంవిలేజ్‌కి చెందిన చిరువ్యాపారి మందుల శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న తన పాన్‌షాపు నడుపుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. అయితే షాపులో కూల్ డ్రింక్స్ తాగి బాటిళ్లను పడేసి వెళ్తుంటారు. దీంతో అతడు తాగిపడేసిన ప్లాస్టిక్ బాటిళ్లలో, చాకెట్ల, బిస్కెట్‌ల ప్లాస్టిక్ డబ్బాలలో పలురకాల మొక్కలను పెంచుతున్నాడు. షాపునకు వచ్చిన వారు మొక్కలను ఆసక్తిగా తిలకిస్తున్నారు.





ప్లాస్టిక్ బాటిల్‌లో పెంచుతున్న పూలమొక్కలను చూపుతున్న ప్రకృతి ప్రేమికుడు శ్రీనివాస్

బహిరంగ ప్రకటన

[illegible]

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., L.L.B.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony, JANGAON, Dist: Jangaon, Cell: 9848430926

అక్షరయోధుడికి ఘన నివాళి

మరిపెడ/కురవి/గార్ల: అక్షరయోధుడు షోయబుల్లా ఖాన్ జయంతిని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లచ్చయ్య, రవి, అక్తర్‌పాష, వేణుగోపాల్, గోవర్ధన్, బేతమల్ల సహదేవ్, గుంటి సురేష్, టి.ప్రమోద్‌నాయక్, వీరన్న, బుడాన్, ప్రశాంత్, రాము, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, వెంకట్‌రెడ్డి, భూక్యా నాగేశ్వరరావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు